teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 77 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 22 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## రెవెన్యూ శాఖలో 217 పోస్టులను మంజూరు

**త్వరలో జాబ్ నోటిఫికేషన్ విడుదల**

**నిరుద్యోగులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది ప్రభుత్వం**



హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది తెలంగాణ ప్రభుత్వం. త్వరలోనే ఓ భారీ జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం అయింది. అందుకోసం రెవెన్యూ శాఖలో 217 పోస్టులను మంజూరు చేస్తూ గురువారం సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఈ పోస్టులున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన 15 కొత్త రెవెన్యూ మండలాల్లో 189 పోస్టులు, అలాగే రెండు డివిజన్ల కోసం మరో 28 పోస్టులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసింది. గద్వాల, నల్గొండ, వికారాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లలో ఈ పోస్టులను భర్తీ చేసేందుకు అతి త్వరలో ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికపైనే చర్యలు తీసుకుంటారా..?

**రిపోర్టు కాపీలో పేజీల సంఖ్య ఏది**

**ప్రశ్నిస్తూ.. అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు**

**కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్లపై జరిగిన విచారణ**




హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారా? అని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌ను తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు దాఖలు


మిగతా 2 లో




## పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్ల


# కలకలం

## దుమారం రేపుతున్న పీసీ అభ్యర్థుల నకిలీ బొనఫైడ్ సర్టిఫికెట్లు




**59 మందిని గుర్తించిన పోలీసుశాఖ**

**అభ్యర్థుల శిక్షణను నిలిపివేయనున్నట్లు వెల్లడి**



**పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం కలకలం రేపుతోంది. తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో అభ్యర్థులు నకిలీ బొనఫైడ్ సర్టిఫికెట్లు సమర్పించడం దుమారం రేపుతోంది. 59 మంది అభ్యర్థులు తప్పుడు సర్టిఫికేట్లతో ఉద్యోగాల్లో చేరారరని పోలీసు శాఖ గుర్తించింది.**



## నాపై కుట్రలు పన్నుతున్నారు

**రాజకీయ కారణాలతోనే ఎన్నిక జరిగినట్లు సందేహం వ్యక్తం**

**టీబీజీకేఎస్ అధ్యక్ష పదవిపై స్పందించిన కవిత**

.. వివరాలు 2లో




## దేశ ఆర్థిక వ్యవస్థలో రంగారెడ్డి భారీగా కాంట్రిబ్యూట్

**గురుగ్రామ్‌ను వెనక్కి నెట్టిన రంగారెడ్డి జిల్లా**

**తలసరి జీడీపీలో అగ్రస్థానం**

**రూ.11.46 లక్షలు**

**భవిష్యత్తుపై నిపుణుల దృష్టి**

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం వేగంగా వృద్ధి చెందుతోందని తాజా డేటా చెబుతోంది. అయితే ఈ అభివృద్ధికి కేంద్రంగా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా భారీగా కాంట్రిబ్యూట్ చేస్తున్నట్లు వెల్లడైంది.

.. వివరాలు 2లో

## యూరియాను సమానంగా పంచే బాధ్యత..

# రాష్ట్ర ప్రభుత్వానిదే

**తెలంగాణలో యూరియా కొరతపై స్పందించిన కిషన్ రెడ్డి**

**యూరియా విషయంలో సాంకేతిక సమస్యలు వచ్చాయ్**

**తెలంగాణకు రూ.76 వేల కోట్ల సబ్సిడీ ఇచ్చామని స్పష్టం**

**ఎరువుల ధరలను కేంద్రం పెంచలేదని క్లారిటీ**



హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో యూరియా కొరతపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. యూరియా విషయంలో సాంకేతిక సమస్యలు వచ్చాయని అన్నారు. యూరియాపై తెలంగాణకు రూ.76 వేల

మిగతా 2 లో




## ద్విచక్ర వాహనదారులకు రుసుము లేదు

**టోల్ వసూలుపై స్పష్టత ఇచ్చిన NHAI స్పష్టం**

**సోషల్ మీడియాలో నకిలీ వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి**

.. వివరాలు 2లో

## గణేష్ మండపాల ఏర్పాటుకు

# అనుమతి తప్పనిసరి

**పోలీస్ శాఖ ఆదేశాలు జారీ**

**ఈ నెల 27 ప్రారంభంకానున్న వినాయక చవితి**

**ఈ మేరకు ఏర్పాట్లలో చిన్నా పెద్ద**

**ఈ నేపథ్యంలో అప్రమత్తమైన తెలంగాణ పోలీస్ శాఖ**



హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27 దేశవ్యాప్తంగా వినాయక చవితి ప్రారంభం కానుంది. ఈ మేరకు నెల రోజుల నుంచే చిన్నా పెద్ద తేడా లేకుండా అంతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో సైతం వినాయక చవితి పెద్ద ఎత్తున చేస్తారు. దీంతో

మిగతా 2 లో




## సినీ కార్మికుల ఫెడరేషన్‌కు లేబర్ కమిషన్ ఝలక్

**అసలు ఫెడరేషన్ లో నిజంగా ఏం జరుగుతోంది**

**కీలక వివరాలు ఇవ్వాలని నోటీసులు జారీ**

**ఫెడరేషన్ ఈ వివరాలు బయట పెడుతుందా..?**

హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): సినీ కార్మికుల ఫెడరేషన్ కు లేబర్ కమిషన్ ఝలక్ ఇచ్చింది. ఫెడరేషన్ కు సంబంధించిన కీలక వివరాలు ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. కాగా గత కొద్దిరోజులుగా జరుగుతున్న సినీ కార్మికుల

మిగతా 2 లో


## ట్రాన్స్‌జెండర్లకు సర్కార్ మరో బంపర్ అఫర్

**ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు నిర్ణయం**

**వారిని సెక్యూరిటీ విధుల్లో నియామకానికి రంగం సిద్ధం**

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు మరో బంపర్ అఫర్ ప్రకటించింది. ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలు ప్రభుత్వ సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ విధుల్లో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే గత ఎనిమిది నెలలుగా హైదరాబాద్‌లో

మిగతా 2 లో



## భారత యువతకు శుభాన్షు శుక్లా కీలక సందేశం

**నేను చేయగలిగితే, మీరు కూడా చేయగలరు**

**ఒకదాని తర్వాత ఒకటి మిషన్ పూర్తి చేస్తూ ముందుకు సాగాలి**

.. వివరాలు 2లో

## ఉద్యోగం లేని యువతకు ఫ్రీగా కోర్సులు..

# ఉద్యోగ అవకాశాలు

**స్వామి రామానంద తీర్థ గ్రామీణ అభివృద్ధి శాఖ కీలక ప్రకటన**




హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ లోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ అభివృద్ధి శాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని గ్రామాల్లో నివసిస్తున్న

మిగతా 2 లో



## స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ థర్డ్ గ్రేడ్ పార్టీ అయిందా

**కాంగ్రెస్ పార్టీ చరిత్ర కేసీఆర్‌ను అడిగి తెలుసుకో**

**కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి వెంకట్‌రెడ్డి తీవ్ర విమర్శలు**

హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ థర్డ్ గ్రేడ్ పార్టీ అని ఉప రాష్ట్రపతి అభ్యర్థిని రేవంత్ రెడ్డే పెడితే కచ్చితంగా వ్యతిరేకిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు

మిగతా 2 లో

## ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్

**సీఎస్ రామకృష్ణ రావు అధికారిక ఉత్తర్వులు జారీ**

**రెండేళ్ల పాటు బాధ్యతల్లో కొనసాగనున్న హర్పాల్ సింగ్**

హైదరాబాద్, ఆగష్టు 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారుగా లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్ (రిటైర్డ్)ను నియమిస్తూ గురువారం సీఎస్ రామకృష్ణ రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు హర్పాల్ సింగ్ ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోన్న నీటిపారుదల సౌరంగ ప్రాజెక్టులలో సమస్యలను పరిష్కరించడం, పనులను వేగవంతం చేయడంతో పాటు



మిగతా 2 లో


# దేశ ఆర్థిక వ్యవస్థలో "రంగారెడ్డి" భారీగా కాంట్రిబ్యూట్




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం వేగంగా వృద్ధి చెందుతోందని తాజా డేటా చెబుతోంది. అయితే ఈ అభివృద్ధికి కేంద్రంగా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా భారీగా కాంట్రిబ్యూట్ చేస్తున్నట్లు వెల్లడైంది. దీంతో దేశంలోని సంపన్న జిల్లాల జాబితాలో గురుగ్రామ్ ను మొదటి స్థానం నుంచి వెనక్కు నెట్టేసి తొలి స్థానంలో దూసుకుపోతోంది రంగారెడ్డి. తాజా డేటా ప్రకారం రంగారెడ్డి జిల్లా నుంచి తలసరి జీడీపీ రూ.11లక్షల 46వేలుగా ఉన్నట్లు వెల్లడైంది. ప్రధానంగా ప్రపంచ ఐటీ సంస్థలకు సరికొత్త డెస్టినేషన్ గా రంగారెడ్డి జిల్లా మారటం రూపురేకలను మార్చేస్తోందని తేలింది. దీనికి తోడు జిల్లాలో ఉన్న ఫార్మా రంగం, టెక్ పార్క్ అభివృద్ధిలో కీలక భాగస్వామ్యాన్ని అందిస్తున్నాయని తేలింది. ఈ అభివృద్ధి కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తూ ప్రజలకు ఉపాధి అవకాశాలను పెంచుతోంది. రోజురోజుకూ కొత్త కంపెనీల రాక దేశం నలుమూలల నుంచి రంగారెడ్డి జిల్లాకు స్కిల్డ్ వర్క్ ఫోర్స్ మైగ్రేషన్ కి దారితీసినట్లు తేలింది.

తొలిస్థానంలో రంగారెడ్డి విజయ పరంపరతో ముందుకు సాగుతుండగా గురుగ్రామ్, బెంగళూరు, నోయిడా వంటి నగరాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అలాగే గురుగ్రామ్, బెంగళూరు ప్రధానంగా స్టార్టప్ ఎకోసిస్టమ్ వృద్ధిలో భాగస్వాములుగా మారుతున్నాయని వెల్లడైంది. దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా రూపాంతరం చెందిన రంగారెడ్డి జిల్లా దేశ ఆర్థిక పురోభివృద్ధిలో వస్తున్న మార్పులను హైలైట్ చేస్తోంది. రాబోయే సంవత్సరాల్లో ఈ జిల్లా ఎలా ముందుకు సాగుతుంది. ఎలాంటి కొత్త మార్పులకు వ్యాపార అవకాశాలకు కేంద్రంగా మారుతుందనే అంశంపై చాలా మంది దృష్టి సారిస్తున్నారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రాధాన్యత వారి పోటీతత్వాన్ని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు. ఆర్థిక సర్వే 2024-25 నుండి వచ్చిన ఈ తాజా డేటా తెలంగాణ జిల్లా మొదటి స్థానంలో నిలవటం టెక్నాలజీతో పాటు వ్యూహాత్మక పెట్టుబడుల ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది.

## భారత యువతకు శుభాన్షు శుక్లా కీలక సందేశం



న్యూ ఢిల్లీ, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): భారతీయ వ్యోమగామి, ఆక్సియం 4 మిషన్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత యువతకు శుభాన్షు శుక్లా కీలక సందేశం అందజేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను అక్కడికి చేరుకుని అంతరిక్షంలోకి వెళ్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ మీకు నా సందేశం ఏమిటంటే నేను దీన్ని చేయగలిగితే, మీరు కూడా దీన్ని చేయగలరు. ఒకదాని తర్వాత ఒకటి మిషన్ పూర్తి చేస్తూ మనం ఇక్కడ నుండి ముందుకు సాగాలి. మనకు గగన్‌యాన్ ఉంది, మనకు భారతీయ అంతరిక్ష్ స్టేషన్, వరుస మిషన్లు ఉంటాయి. మీరు కలలు కనాలని నేను కోరుకుంటున్నాను. మీరు దీన్ని చేయగలరని మీరు నమ్మాలని నేను కోరుకుంటున్నాను. త్వరలో కలిసి మనం దానిని సాకారం చేసుకుంటాము. పైకి వెళ్లేటప్పుడు, కక్ష్యలో ఉన్నప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు భారత్ ఇప్పటికీ అంతరిక్షం నుండి చాలా అందంగా కనిపించింది. జై హింద్! జై భారత్! అని ఆయన తన సందేశాన్ని భారత పౌరులతో పంచుకున్నాడు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

అప్రమత్తం అయిన తెలంగాణ పోలీస్ శాఖ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాలు, మండలాలు, పట్టణ కేంద్రల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహలను పిలిచి పాటించాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. అలాగే విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ లింక్ (https://policeportal.tspolice.gov.in/index.htm)ను కూడా పోలీసుల కేటాయించారు. అలాగే మండపాలకు ఉపయోగించే విద్యుత్ కనెక్షన్ కోసం డీటీ కట్టాలని, సొంతంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, నిపుణులతో మాత్రమే ఆ పని చేయించుకోవడం సురక్షితమని పోలీసులు తెలిపారు. అలాగే కాలనీల్లో ఏర్పాటు చేసే మండపాలను వినాయక విగ్రహాల ఎత్తు కు తగ్గట్టుగా గాలి, వానను తట్టుకునేలా బలిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. అలాగే భక్తుల రద్దీ అధికంగా ఉన్న మండపాల వద్ద ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకొవాలని, ఎవరైనా మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ శాఖ వినాయక మండపాల నిర్వహకులకు ఆదేశించింది.

## ట్రాన్స్‌జెండర్లకు సర్కార్ మరో బంపర్ అఫర్

మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విజయవంతంగా సేవలందిస్తున్న ట్రాన్స్‌జెండర్లను ఇప్పుడు జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, హెచ్ఎండీఏ లలో సెక్యూరిటీ విధుల్లో నియమించాలని నిర్ణయం తీసుకుంది. అలాగే దశలవారీగా ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ విధుల్లోకి తీసుకునేందుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ట్రాన్స్‌జెండర్ల నైపుణ్యాలు, విద్యార్హతల ఆధారంగా శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో 25, ఆర్టీసీలో 20 ఉద్యోగాలను ట్రాన్స్‌జెండర్ల కోసం గుర్తించారు. ముఖ్యమంత్రి ఆమోదం తర్వాత ఈ పథకం వెంటనే అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన ఉపాధిని అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. కాగా ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఆ చర్యలపై LGBTQ కమ్యూనిటీకి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సినీ కార్మికుల ఫెడరేషన్‌కు లేబర్ కమిషన్ ఝలక్

మొదటి పేజీ తరువాయి




సమ్మెకు గురువారం తెరపడుతుందని అందరూ అనుకుంటుండగా ఊహించని విధంగా ఫెడరేషన్ కు భారీ షాక్ ఇచ్చింది లేబర్ కమిషన్. కార్మికుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ఫీజులు, ఇప్పటి వరకు అందుకున్న చందాల వివరాలు పూర్తిగా సమర్పించాలని గురువారం నోటీసులు పంపింది. సినీ కార్మికులకు 30 శాతం వేతనాలు పెంచాలని ఆగస్టు 4 నుంచి కార్మికుల ఫెడరేషన్ సమ్మెలో పాల్గొంటుండగా టాలీవుడ్ లో అన్ని సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్ ల షూటింగ్ నిలిచిపోయాయి. పలుమార్లు నిర్మాతల మండలి, ఫెడరేషన్ మధ్య చర్చలు జరిగినప్పటికీ అవేవి కూడా ఓ కొలిక్కి రాలేకపోయాయి. అయితే గురువారం మరోసారి నిర్మాతల మండలి, ఫెడరేషన్ మధ్య చర్చలు జరుగుతుండగా ఫెడరేషన్ కు సంబంధించిన ముఖ్యమైన వివరాలు కోరుతూ లేబర్ కమిషన్ బిగ్ ట్విస్ట్ ఇచ్చింది. మరి ఫెడరేషన్ ఈ వివరాలు బయట పెడుతుందా? అసలు ఫెడరేషన్ లో నిజంగా ఏం జరుగుతోంది అనేవిప్రపంచానికి తెలిసే అవకాశాలున్నాయి.

## ఉద్యోగం లేని యువతకు ఫ్రీగా కోర్సులు.. ఉద్యోగ అవకాశాలు

మొదటి పేజీ తరువాయి




పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పాసై ఏ ఉద్యోగం లేని యువతీ, యువకులకు ఫ్రీగా కంప్యూటర్, సోలార్ సిస్టమ్ ఇన్ స్టలేషన్ అండ్ సర్వీస్ కోర్సులు చెప్పి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సంస్థ చైర్మన్ తెలిపారు. అకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ) మూడున్నర నెలలు ఉచిత శిక్షణ ఇస్తారు. దీనికి బి.కామ్ పాస్ అయిన వారు అర్హులు గా పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పాసైన వారికి కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్ మూడున్నర నెలలు ఉచిత శిక్షణ, హస్టల్ భోజన వసతి కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే టెన్త్, చదివిన వారికి సోలార్ సిస్టమ్ ఇన్ స్టలేషన్ అండ్ సర్వీస్ లో మూడున్నర నెలలు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ భోజన వసతులు కల్పించి శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగం కూడా ఇప్పిస్తామని వెల్లడించారు. ఆటో మొబైల్-2 వీలర్ సర్వీసింగ్ కోర్సులో ఫ్రీ ట్రైనింగ్‌కు కూడా పదోతరగతి పాసైన వారు అర్హులుగా పేర్కొన్నారు.

ఈ మేరకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. దీనికోసం అభ్యర్థుల వయస్సు 18 నుంచి 30 సంవత్సరాలలోపు ఉండాలి. అలాగే గ్రామీణ అభ్యర్థులై ఉండాలి. చదువు మధ్యలో ఉన్నవారు అర్హులు కాదని తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్ వాటి జిరాక్స్ కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తీసుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం, జలాల్ పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ సంస్థకు రావాల్సిందిగా సూచించారు. పూర్తి వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ థర్డ్ గ్రేడ్ పార్టీ అయిందా

మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం పొలిటికల్ సర్కిల్‌లో హీట్‌ను పుట్టిస్తున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికల విషయంలో హస్తం పార్టీ డ్రామాలకు తెరలేపిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ మీకు థర్డ్ గ్రేడ్ పార్టీ అయిందా అంటూ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర గురించి అయ్య కేసీఆర్ ను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కల్వకుంట్ల కుటుంబం సోనియా గాంధీతో ఫొటోలు దిగిన విషయం మర్చిపోయిందేమోనని సెటైర్లు వేశారు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బరిలోకి దిగడం బీఆర్ఎస్ పార్టీకీ ఏ మాత్రం ఇష్టం లేనట్లుందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో అన్నదాతలు యూరియా కోసం కష్టాలు పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వంతో కాదని, కేంద్ర సర్కారుతోనే అనే విషయం గుర్తించాలన్నారు. తమ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురించి మాట్లాడే కనీస అర్హత కేటీఆర్‌కు లేదని ఫైర్ అయ్యారు. త్వరలోనే బీఆర్ఎస్ అగ్ర నాయకుల అవినీతి బయటపడుతుందని ప్రజలే ఆ పార్టీకి తగిన రీతీలు శిక్ష వేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# నాపై కుట్రలు పన్నుతున్నారు



హైదరాబాద్, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్, ఆగస్ట్ 21: సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పొ ఒప్పొ అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాననని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

## పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్ల కలకలం

హైదరాబాద్, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం కలకలం రేపుతోంది. తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో అభ్యర్థులు నకిలీ బోనఫైడ్ సర్టిఫికెట్లు సమర్పించడం దుమారం రేపుతోంది. 59 మంది అభ్యర్థులు తప్పుడు సర్టిఫికేట్లతో ఉద్యోగాల్లో చేరారని పోలీసుశాఖ గుర్తించింది. వారిపై తాజాగా సీసీఎస్ లో కేసు నమోదు కావడంతో ఫేక్ ధ్రువపత్రాలు సమర్పించిన అభ్యర్థుల శిక్షణను నిలిపివేసి తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. 2022 నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయిన అభ్యర్థులలో ఈ మోసం గమనించారు. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన 59 మంది అభ్యర్థులలో 54 మంది కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ కావడం గమనార్హం. సాధారణంగా ఇతర ఉద్యోగాల్లో నకిలీ ధృవపత్రాల అంశం తెరపైకి వస్తే అలాంటి అక్రమార్కులను పోలీసు పట్టుకుంటారు. కానీ ఇప్పుడు పోలీసు శాఖలోనే నకిలీ సర్టిఫికెట్ల అంశం బయటకు రావడం కలకలంగా మారింది.

## నిర్మలా సీతారామన్ తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

### ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించిన్నట్లు సమాచారం



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలో పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో భట్టితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి ఉన్నారు. అంతకు ముందు జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ సమావేశానికి హాజరైన భట్టి విక్రమార్క రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చర్యలు తీసుకోవాలని వాటాకు తగిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో, వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు 14 శాతం వృద్ధి స్థిరపడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9 శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా, దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికపైనే చర్యలు తీసుకుంటారా..?

మొదటి పేజీ తరువాయి

చేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు ఆర్యమ సుందరం, శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. రాజకీయ ఉద్దేశంతోనే ఈ నివేదిక ఇచ్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ నివేదిక ఆధారంగా తీసుకునే చర్యలపై ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి సమయం కావాలని ఏజీ కోర్టును కోరారు. దీంతో విచారణను నేటికీ వాయిదా వేసింది.

**రిపోర్టు కాపీలో పేజీల సంఖ్య ఏది?**

విచారణ సందర్భంగా సమర్పించిన పీసీ ఘోష్ రిపోర్టు కాపీ సక్రమంగా లేదని, రిపోర్టు కాపీలో పేజీల సంఖ్య లేకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. దీనిపై పిటిషనర్ తరఫున లాయర్ ఆర్యమ సుందరం న్యాయస్థానికి క్షమాపణ చెప్పారు. వాదనల సందర్భంగా పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన లాయర్లు కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వకుండా ఆయనకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని, కేసీఆర్ అడిగినా కమిషన్ రిపోర్టు ఇవ్వలేదని వాదించారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేలా కాళేశ్వరంపై ఓ మంత్రి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని, రిపోర్టు వివరాలను సీఎం మీడియా సమావేశంలో వెల్లడించారని తెలిపారు. 60 పేజీల కమిషన్ రిపోర్ట్‌ను మీడియా ప్రతినిధులకు అందజేశారని కోర్టుకు తెలిపారు.

## యూరియాను సమానంగా పంచే బాధ్యత.. రాష్ట్ర ప్రభుత్వానిదే

మొదటి పేజీ తరువాయి

కోట్ల సబ్సిడీ ఇచ్చామని స్పష్టం చేశారు. ఎరువుల ధరలను కేంద్రం పెంచలేదని క్లారిటీ ఇచ్చారు. యూరియాను సమానంగా పంచే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని చెప్పారు. కాంగ్రెస్ ఎంపీలు ధర్నాలు చేశారని రైతులు సమస్యలు తీర్చాలని యూరియా ఇస్తాం అది కేంద్ర ప్రభుత్వంగా తమ బాధ్యత అని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్టాక్ పెట్టాం. అదేమైందో తెలియడం లేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. యూరియాను పద్ధతి ప్రకారం వాడుకోవాలని చెప్పారు. దుర్వినియోగం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సూచించారు.

రైతుల విషయంలో కేంద్రం కమిట్‌మెంట్‌తో ఉందని అందుకే అంతర్జాతీయంగా ఇబ్బందులు ఉన్నా. రైతులకు మేలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ మంత్రులు రోజూ యూరియా లేదని మాట్లాడటం కారణంగా దొరికిన చోట కొందరు దీన్ని స్టోర్ చేసుకోవడం కారణంగా సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. 11 ఏళ్లలో ఏనాడూ యూరియా కొరత ఏర్పడలేదు. తెలంగాణకు 20 లక్షల మెట్రిక్ టన్నుల అవసరం ఉందని అడిగారు. ఇప్పటివరకు 20 లక్షల మెట్రిక్ టన్నుల సప్లయ్ జరిగింది. మరో 2 లక్షల యూరియా అందుబాటులోకి తీసుకొస్తాం. వర్షాలు బాగా కురిశాయి రైతులు పంట వేశారు. అందుకోసం వారికి సహకరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది అని కిషన్ రెడ్డి అన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు రుసుము లేదు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు మరియు జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలలోని టోల్ ప్లాజాల వద్ద ద్విచక్ర వాహనదారుల నుండి ఎటువంటి వినియోగదారు రుసుము వసూలు చేయబడదని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ స్పష్టం చేసింది. టోల్ ప్లాజాలలో ద్విచక్ర వాహనదారుల నుండి టోల్ వసూలుకు సంబంధించి సోషల్ మీడియాలో వ్యాపించే నకిలీ వార్తలపై రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చింది. జాతీయ రహదారులపై వినియోగదారు రుసుము జాతీయ రహదారి రుసుము (రేట్లు మరియు వసూలు నిర్ణయం) నియమాలు, 2008 ప్రకారం వసూలు చేయబడుతుందని మరియు ద్విచక్ర వాహనదారుల నుండి టోల్ రుసుము వసూలు చేసే ప్రతిపాదన లేదని NHAI తెలిపింది.

## ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్

మొదటి పేజీ తరువాయి

ఆయన నైపుణ్యాన్ని, సేవలను నీటి పారుదల, సీఏడీ విభాగంలో వినియోగించుకోనున్నారు. కాగా, జనరల్ హర్పాల్ సింగ్ భారత సైన్యంలో 40 ఏళ్లకు పైగా పని చేశారు. భారత రక్షణ దళాల వ్యూహాత్మక మౌలిక సదుపాయాలలో ఆయన నిష్ణాతుడు. పెద్ద ఎత్తున సివిల్ మౌలిక సదుపాయ ప్రాజెక్టులను మార్గదర్శనం చేయడం, అధునాతన సాంకేతికత, పరిష్కారాలను అమలు చేయడంలో హర్పాల్ సింగ్‌కు అపార అనుభవం ఉంది. ఇక బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్‌గా, ఇండియన్ ఆర్మీలో ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా, వ్యూహాత్మక సొరంగాలు, ఇతర భూగర్భ మౌలిక సదుపాయ ఆస్తుల అభివృద్ధిలో హర్పాల్ సింగ్ కీలకపాత్ర పోషించారు. రోహ్‌తాంగ్ పాస్ కింద అటల్ టన్నెల్ పూర్తి, సిక్కింలో థీంగ్ టన్నెల్, అరుణాచల్ ప్రదేశ్‌లో సెలా, నెచిఫు టన్నెల్స్ పురోగతి, దేశ సరిహద్దు పాస్‌ల వెంట అనేక సొరంగాల ప్రణాళికలో కీలక వ్యవహరించారు. అత్యంత సవాలుతో కూడిన హిమాలయ భౌగోళిక పరిస్థితుల్లో ఆయన సివిల్ ఇంజనీర్ అయినప్పటికీ, అమెరికాలో పీజీ కోర్సులు చేసి మౌలిక సదుపాయ అభివృద్ధిలో నైపుణ్యం సంపాదించారు. ఇంటర్నేషనల్ రోడ్ ఫెడరేషన్‌కు అధ్యక్షుడిగా, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) వైస్ చైర్మన్‌గా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రిడ్జ్ ఇంజనీర్స్ సంస్థకు వైస్ చైర్మన్, కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా పని చేశారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి



సూర్యాపేట, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన జె ఎస్ బ్రదర్స్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ బట్టల షాపును ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారంలో ప్రజల మన్ననలను పొందినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు.వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పెద్ద నగరాలకే పరిమితమైన కంపెనీలు, షాపింగ్ మాల్స్, నేడు నగరంలో ఏర్పాటు చేశారు అని అన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



సూర్యాపేట, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారురునితో కలిసి నిర్మాణ పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు. చివ్వేంల మండలంలోని అక్కలదేవి గూడెం గ్రామంలో గుండు అంజమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, మాజీ జెడ్పిటిసి, ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేశ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి.అంజద్ అలి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, నంద్యాల సోమిరెడ్డి, బాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ కోటేష్, మండవ రాము, పొడిశెట్టి గురువయ్య, మండవ రామకృష్ణ,గునుగుంట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లతో అవగాహన, శిక్షణా కార్యక్రమం




ఖమ్మం, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్‌లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ లతో ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్యరంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు అవగాహన ఉండాలన్నారు. హెచ్ఎంఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఎంటీపీ యాక్ట్, ఐవీఎఫ్, సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రులు వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలన్నారు. ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్‌లో అవకతకవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ పద్ధతిని వెంటనే మార్చుకోవాలన్నారు. ఫర్టిలిటీ సెంటర్, ఐవీఎఫ్ క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ లాంటి అనేక రకాల ఆస్పత్రులు వస్తున్నాయని, వీటికి పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందేనని స్పష్టంచేశారు. ఆస్పత్రుల్లో తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలన్నారు.ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆస్పత్రులు తమ సహకారం అందించాలని కోరారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీల్లో అమలు అయ్యేలా చూడాలన్నారు. డీఎంహెచ్‌వో బి.కళావతి బాయి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

# గ్రామంలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు



భద్రాచలం, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): దుమ్ముగూడెం మండలం, సున్నంబట్టి గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదల సమయంలో సున్నంబట్టి గ్రామం మునుగుతుందాని స్థానిక ప్రజలు తెలుపగా వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

# నూతన ఆధార్ సాఫ్ట్వేర్‌పై శిక్షణ కార్యక్రమం

## ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్
## త్వరలో జిల్లాలో కొత్త ఆధార్ కేంద్రాలు
## కొత్త సాఫ్ట్వేర్ తో ఆధార్ సేవలు మరింత సులభతరం



ములుగు జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గురువారం రోజున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ములుగు జిల్లాలో ఉన్న ఆధార్ కేంద్ర నిర్వాహకులతో UIDAI ఆదేశాల మేరకు కొత్తగా వచ్చిన యూనివర్సల్ క్లైంట్ ఆధార్ సాఫ్ట్వేర్ పైన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కొత్త ఆధార్ సాఫ్ట్వేర్ తో ఆధార్ సంబంధిత మొబైల్ నెంబర్ లింక్, చిరునామా నమోదు, పేరులో సవరింపులు, పుట్టిన తేదీలో సవరింపులు, కొత్త ఆధార్ కార్డులు మొదలగు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. UIDAI హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్ గారు ప్రతి ఒక్క సర్వీస్ గురించి ఆధార్ సెంటర్ నిర్వాహకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చినారు. 18 సంవత్సరాల వయసు ఉండి ఆధార్ కార్డు లేని వారికి మరియు అనాథ పిల్లలకి మరియు ఎక్కువ వయసు పైబడిన వారికి సంబంధించిన ఆధార్ సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే ఆధార్ సెంటర్ నిర్వాహకులు వారి వారి సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. దరఖాస్తుదారుని నుండి అదనపు రుసుము వసూలు చేసిన, ఎటువంటి పొరపాటు చేసిన, తప్పుడు పత్రాలు అప్లోడ్ చేసిన, అప్లికేషన్ ఫారం తప్పుగా నింపిన దానికి సంబంధించి వివిధ రకాల పెనాల్టీ అమౌంట్ ప్రకారం 1000 రూపాయల నుంచి 50 వేల వరకు ఫైన్ విధించబడునని తెలిపారు అలాగే తప్పును బట్టి ఒక నెల నుండి సంవత్సరం వరకు ఆధార్ సెంటర్ ని డిసేబుల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో UIDAI హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ రత్నాకర్, మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు టీజీ ఆన్లైన్ మేనేజర్ రాకేష్ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించండి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి తారను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్ అభివృద్ధికి సంబంధించిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించిన నేపథ్యంలో, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీమతి తార గారిని డిల్లీ లోని వారి కార్యాలయంలో, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపి శ్రీమతి డికె అరుణతో కలిసి మహబూబ్ నగర్ క్లస్టర్ (మహబూబ్ నగర్, బూత్పూర్, జడ్చర్ల) అభివృద్ధి పైన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోక పోవడంతో మహబూబ్ నగర్ అంటేనే వెనుకబడిన జిల్లాగా, వలసల జిల్లాగా, లేబర్ జిల్లాగా పేరుగాంచిందన్నారు. ఈ క్లస్టర్ లోని మూడు పట్టణాలు అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, విరివిరిగా అనేక కంపెనీలు వస్తాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్ అభివృద్ధికి సంబంధించిన నివేదిక పంపించింది కాబట్టి, ముందుగా మహబూబ్ నగర్ క్లస్టర్ కు ప్రాధాన్యత ఇచ్చి , ఎంపిక చేయాలని ఎమ్మెల్యే ఆమెను కోరారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మహబూబ్ నగర్ క్లస్టర్ నా పార్లమెంట్ నియోజకవర్గంలోని పట్టణాలని మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధి చెందితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే తెలిపారు.

# వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కొరకు స్థల పరిశీలన

## కొత్త మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలు సమర్పించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో నూతనంగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ గురించి అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం బండారుపల్లిలోని జిల్లా పశు వైద్యశాఖ కార్యాలయ ఆవరణము ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఒకే మార్కెట్ ఉన్నందున, జిల్లా పశు వైద్య శాఖ కార్యాలయ ఆవరణంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి కొమురయ్య, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకస్మిక తనిఖీ



ఏటూరునాగారం, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గురువారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ తనికి చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ సిబ్బందితో మాట్లాడి పాఠకుల సంఖ్య పెంచి వారికి కావలసిన పుస్తకాలను అందించాలని చెప్పారు. గ్రంథాలయం చుట్టూ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, లక్కీ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, ములుగు మార్కెట్ కమిటీ మెంబెర్ పెద్ది రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ మెంబెర్ దేవ్ సింగ్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కర్ల తరుణ్, నగవత్ కిరణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక యువకుడికి అండగా నిలిచిన కుంజ సూర్యరామ్

## జాతీయ స్థాయి పోటీలకు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



పినపాక, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): కడు పేదరికంలో ఉన్నప్పటికీ క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలానికి చెందిన ఆదివాసీ యువకుడు దబ్బగట్ల లోకేష్‌కు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్యరామ్ అండగా నిలిచారు. పాండిచ్చేరిలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు హాజరు కావడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లోకేష్‌కి సూర్యరామ్ ₹10,000 ఆర్థిక సాయం అందించినారు. కిన్నెరసాని స్పోర్ట్స్ పాఠశాలలో అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్న లోకేష్ అండర్-14 విభాగంలో తన సత్తా చాటాడు. హనుమకొండ, జారండ్‌లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కానీ, పేదరికం కారణంగా జాతీయస్థాయిలో తెలంగాణకు పేరు తీసుకురావాలన్న తన కల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్యరామ్ వెంటనే స్పందించి లోకేష్‌కి ఆర్థిక సాయం అందించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని సూర్యరామ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. లోకేష్‌ను ఇతర క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని, జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సకాలంలో సాయం అందించిన సూర్యరామ్‌కు లోకేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయంతో లోకేష్ ఇప్పుడు ధైర్యంగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి సిద్ధమయ్యాడు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, సూర్యన్న టీం సభ్యులు పినపాక పట్టి నగర్ సతీష్, భాను, పొనుగోటి చంద్రరావు, అచ్చా నవీన్, జరుపుల రాము నాయక్, కోడిరెక్కల సాయి కుమార్, కల్తీ ప్రభాకర్, అత్తె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్





ములుగు, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు గురువారం ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో, దేవగిరిపట్నం గ్రామాల్లో బంజారాల యువతులు బతుకమ్మ గా చేసుకునే తీజ్ పండగ ఉత్సవాల్లో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి పాల్గొని తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ పండగ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాలు ఎంతో సంతోషంగా 9 రోజులు ఎంతో సంతోషంగా జరుపుతూ చివరి రోజున వారి సంప్రదాయాలతో కుల పెద్దమనుషుల సమక్షంలో తీజ్ పండగ జరుపుతారని వారికి కావలసిన అవసరాలను గానీ, సౌకర్యాలను మంత్రి సీతక్క గారి దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు,ములుగు జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగమణి గారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, ములుగు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుంటోజు పావని, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి, పత్తిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ధరావత్ సారయ్య,దేవగిరిపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్రు, బాల బ్రహ్మాచారి కిషన్ మహారాజ్, ములుగు పట్టణ నాయకులు గుంజోజు నిరంజన్ చారి, ములుగు పట్టణ మహిళ అధ్యక్షురాలు రాధిక, పట్టణ మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల స్వర్ణ, గ్రామాల ప్రజలు బంజారా మిత్రులు మహిళలు, నాయకులు, యువతులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





కేసముద్రం, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పతశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. క్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్ లను తెరవాలని రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని.. రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు. అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్దతిలో పాటాలు నేర్పాలని అన్నారు. డోర్నకల్ మండలంలోని శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్ దుకాణాన్ని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తనిఖీ చేసి షాపులోని నిల్వలను, రైతులు కొన్న రశీదులను పరిశీలించారు. ఈ తనిఖీలో సంబందిత వ్యవసాయ అధికారులు, తహసిల్దార్ లు కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా, గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు , ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు, మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా, చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను, జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం గ్యానేశ్వర్, రాష్ట్ర సహాధ్యక్షులు దాస్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కోశాధికారి ధనరాజ్ ల అధ్వర్యంలో ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన ఎన్నికలలో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య, సహా అధ్యక్షులుగా అల్లెన్ విజయ్, ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి విజయ్ కుమార్, కోశాదికారిగా సి. హెచ్. పవన్ సాయి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు దాస్య నాయక్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గం యొక్క ప్రొసీడింగ్ కాపీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు అందజేశారు.

# పిఎం అవాస్ యోజన సర్వే ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పిఎం అవాస్ యోజన సర్వే పనులను ఈ నెలాఖరు లోపు పూర్తిచేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి గృహ నిర్మాణ, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 55,444 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 3,359 ఇండ్లు మాత్రమే సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే పనులను వేగవంతం చేసి ప్రతిరోజూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని సర్వే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతి రోజు సర్వే నివేదికలు తనకు అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపిడీవోలు సర్వే పూర్తి చేయడాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని తెలిపారు. కాటారం డివిజన్ లో చాలా నత్తనడకన జరుగుతున్నదని వేగం పెంచాలని ఆదేశించారు. వేగం పెంచేందుకు ఎంపిడీవోలకు అదనపు లాగిన్స్ కూడా ఇచ్చామని, డ్రైవ్ చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ స్కూల్లో 8 మంది పిల్లలకు వైరల్ ఫీవర్

**పిహెచ్సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి**



మొగుళ్లపల్లి, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల కస్తూర్బా గాంధీ స్కూల్లో 8 మంది పిల్లలకు వైరల్ ఫీవర్స్ వచ్చినట్లు పిహెచ్సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి చెప్పారు. ఇందులో నలుగురు పిల్లలకు జ్వరంతో వాంతులు వచ్చినట్లు చెప్పారు. కస్తూర్బా స్కూల్లో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, గురువారం స్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ చెప్పారు. కాగా సోషల్ మీడియా గ్రూపుల్లో ఫుడ్ పాయిజన్ జరిగిందని వస్తున్న సందేశాలపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం కోసం జిల్లా విద్యా శాఖాధికారి రాజేందర్, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి సునీత, మొగులపల్లి ఎస్సై అశోక్ హుటాహుటిన పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్కూల్ ఎస్ ఓ శైలజను వైరల్ ఫీవర్స్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. సోషల్ మీడియా గ్రూపులో ఫుడ్ పాయిజన్ అయినట్లు వస్తున్న మెసేజిలు ముమ్మాటికీ అవాహస్తమని, పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందొద్దని డిఈఓ రాజేందర్ సూచించారు. హొటళ్లు నుండి తెచ్చే ఆహార పదార్థాలు అనుమతించొద్దని ఎస్ఓ ఆదేశించారు.

# అడిషనల్ కలెక్టర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బాదం ప్రవీణ్



ములుగు, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మహేందర్ జీ కి పుష్ప గుచ్చము అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ జీని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో %ఐఎం% రామ్ పతి గారు మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ మరియు జిల్లా సీనియర్ రైస్ మిల్లర్లు గోపు వాసుదేవరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎం. శ్రీనివాస్ రావు**



ములుగు జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 2025 ఆగష్టు 22 తేదీన "పనుల జాతర" కార్యక్రమం పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎం. శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీలలో ఇప్పటికే పూర్తయిన పనులను ప్రారంభించడంతో పాటు, కొత్త పనులకు భూమి పూజలు చేయబడతాయి. ఈ సంధర్బంగా చేపట్టబోయే ప్రధాన పథకాలు:

1. ఉపాధి హామీ పథకం (MGNREGS) పనులు.
2. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పనులు.
3. స్వచ్ఛ భారత్ మిషన్ (SBM) పనులు.

**ప్రధానంగా ప్రారంభమయ్యే పనులు:**

కమ్యూనిటీ శౌచాలయ సముదాయములు, పశువుల కొట్టాలు, కొల్లషెడ్లు, మేకల షెడ్లు, వ్యవసాయ బావులు, చెక్ డ్యాములు, తోటలు, ఉద్యానవనాలు, నాడేప్ కంపోస్టు గుంతలు, అజోల్ల నిర్మాణం, పాఠశాల మరుగుదొడ్లు, భవన పైకప్పు వర్షపు నీరు నిల్వ నిర్మాణాలు, ఈత, తాటి చెట్ల నాటడం, వ్యక్తిగత మరుగుదొడ్లు.

**పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో :**

గ్రామ పంచాయితీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహాణ షేడ్లు, సి.సి. రోడ్లు, కమ్యూనిటీ నీరు నిల్వ నిర్మాణాలు.

**2025 -26 సంవత్సరానికి పనుల చర్య ప్రణాళిక:**

జిల్లా పరిపాలనా 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనుల చర్య ప్రణాళిక ఖారారు చేసింది. ఈ ప్రణాళికలో మొత్తం 816 పనులకు రూ.33.42 కోట్లు రూపాయలు వ్యయం కేటాయించబడిందని ఆయన తెలిపారు.


# రైతులకు పూర్తిస్థాయిలో యూరియా బస్తాలు ఇవ్వాలి

**యం0ఏ ఖాదర్ పాష. టీజేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**



వనపర్తి, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మండల కేంద్రాలలో ప్రజా ప్రభుత్వంలో రైతులందరికీ పూర్తిస్థాయిగా యూరియా ఎరువుల బస్తాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండల గ్రామాల్లో ఫెర్టిలైజర్, షాపులల్లో రైతులకు ఎరువులను అధిక ధరలు అమ్ముతున్న డీలర్లపై తనిఖీలు నిర్వహించి, యూరియా కొరత సృష్టించి, అధిక ధరలకు అమ్ముతున్నా ఎరువుల షాపులను రద్దు చేయాలని, రైతులకు ఎరువులను సబ్సిడీతో ఇవ్వకుండా అధికంగా వసూలు చేసిన డీలర్ల లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ నిర్ణీత ధర కన్నా అధిక ధరకు యూరియా అమ్ముతున్న డీలర్ల పై సైతం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని రైతులను నిలువునా దోచుకుంటున్న వ్యవహారంపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయానికి డీలర్లు అమ్మకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్సిడీతో రైతులకు అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టకుండా దళారుల చేతులలోకి పోకుండా చూడాలని సూచించారు. ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్ల దళారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఎరువులు విక్రయించినప్పుడు బిల్లులు సైతం ఇవ్వడం లేదని తెలిపారు. ఫెర్టిలైజర్ షాప్ లపై అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ ఉండాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లో ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేసుకొని, పేద, మధ్య తరగతి రైతుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని, యూరియాను రైతులకు పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జన సమితి ఆధ్వర్యంలో రైతులందరిని ఏకం చేసి, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి



రఘునాథపల్లి, అగస్ట్ 21 (తీన్మార్ న్యూస్): గురువారం జనగామ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతిలో దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతిలో నమోదైన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని వేగంగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ ఫణి కిషోర్, గిర్దావర్ శరత్ చంద్ర, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ కుంట పనులు అందంగా తీర్చిదిద్దాలి





జనగామ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పట్టణం లోని మునిసిపాలిటీ పరిధిలో చేపడుతున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఉద్యాన శాఖ అధికారులతో సందర్శించి పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తూ మొరం నింపి అందంగా తీర్చిదిద్దాలన్నారు. వంపు ప్రాంతాలను మరసతో సరి చేయించాలని, విద్యుత్తు వైర్లు సరిచేసి లైట్స్ అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్ పార్క్ లో మట్టి అంటకుండా ఆట వస్తువులు చుట్టు ఇసుకను నింపాలని సూచించారు. పార్క్ ఆవరణలో చెత్త చెదారం ఉండరాదని అవసరమైన చోట డస్ట్ బిన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కు నిర్వహణ ఎల్లవేళలా చేపడుతూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అందమైన పూల మొక్కల కొరకు అడుగులో తో మట్టిని తీయించి ఎర్ర మట్టిని పోయాలని సూచించారు. నీటిలో పేర్కొన్న నాచును తొలగించేందుకు మత్స్యశాఖ అధికారి సహకారం తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకకాలంలో జిల్లా అంతట అభివృద్ధి పనులు

## పనుల జాతరలో భాగంగా ఆగస్టు 22న కొత్త పనులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వెల్లడి



జనగామ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లాలో పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్తంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పనులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా ముందుగా గుర్తించి మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏకకాలంలో పనులను జిల్లా అంతట ప్రారంభించడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. పూర్తయిన పనులు ప్రారంభోత్సవం చేయుటకు "పనుల జాతర - 2025" అని ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా "ఇందిరా మహిళా శక్తి" - ఉపాధి భరోసా" క్రింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కంపోస్ట్ గుంతలు, కోళ్ళ ఫారాలు, 'పొలం బాటలు" నర్సరీల పెంపకం, "జలనిధి" క్రింద చెక్ డ్యాములు, ఫారం పాండ్లు, ఊట కుంటలు. గ్రామీణ మౌలిక వసతుల కొరకు సిసి రోడ్లు, గ్రామా పంచాయతీ. భవనాలు, అంగన్వాడీ భవనాలు మొదలగు పనులు, స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్) ద్వారా ప్లాస్టిక్ వేస్ట్ యూనిటీ, సెగ్రీ గేషన్ షెడ్ లు, కమ్యూనిటి సానిటర్ కాంప్లెక్సు, అంగన్వాడి టాయిలెట్స్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం (CRR/MRP) నిధులతో గ్రామీణ రహదారుల నిర్మాణం పనులు ప్రారంభించడానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# సీనియర్ సిటీజన్స్ సమసజానికి మార్గ నిర్దేశకులు


### జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ




హనుమకొండ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): నడుస్తున్న సమాజానికి సీనియర్ సిటీజన్స్ మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ అన్నారు. ఈరోజు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థం అన్నారు. చట్టపరమైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికిహకృషి చేస్తామని అన్నారు. సీనియర్ సిటీజన్స్ సమాజంలో గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సినచర్యలు ఆచరణరూపం దాల్చడానికి డి.ఎల్.ఎస్.ఏ. కృషిచేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులు ఉంటారని, వారిని ఏ విధంగా కూడా ఇబ్బందుల పడనీయకుండా కుటుంబ సభ్యులు చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్ మాట్లాడుతూ "వృద్ధులను గౌరవించడం మన ధర్మం, వారికి బ్రతుకు భరోసా కల్పించడం మన ధ్యేయం, వారిని ఆదరించడం మన కర్తవ్యం, వారి పట్ల ప్రేమ చూపడం మనిషి తరం యొక్క నిజమైన నిర్వచనం అని తెలిపారు. సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాట్లాడుతూ "వృద్ధుల పాత్ర ఎంతో విలువైనదిగా తెలిపారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు కాదు, జీవన అనుభవాల ఖజానా, జ్ఞాన సంపదగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలి

### వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



వరంగల్ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5 కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయం తో బల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్

42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గా లో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బిరన్నకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంత్రి, మేయర్, కలెక్టర్, కమిషనర్ మధ్యాహ్నం భోజనం వడ్డించారు. కరిమాబాద్ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి అందచేశారు. అనంతరం కరీమాబాద్ ఆదర్శ పరపతి సంఘ భవనంలో, రంగషాయిపేట కమ్యూనిటీ హాల్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ

ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సమస్యల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వివరించారు. సంక్షేమ వసతి గృహాల్లో 40% మిస్ చార్జీలతోపాటు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర వారి ద్వారా జిల్లాలోని 123 ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు, అందులో భాగంగా ఈరోజు కరీమాబాద్ లోని బీరన్నకుంటతో పాటు 55 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడం జరిగిందన్నారు. దశలవారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తామన్నారు. వరంగల్ మహా నగరాన్ని హైదరాబాద్ మాదిరిగా సమగ్ర అభివృద్ధి చేయుటకు గాను మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఏర్పాటుకు ముందుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ నగరాన్ని ముంపు నుండి నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని మంత్రి కోరారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించారని నేడు, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదవారి ఇంటి కలలు సహకారం అవుతున్నాయని కొండ సురేఖ తెలిపారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించగా అర్హులైన అత్యంత పేదవారికి మంజూరు చేయగల వారు ఇల్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా 3500 ఇందిరమ్మ ఇల్లను నిరుపేదవారికి మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న తాను ప్రణాళిక బద్ధంగా జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి వేచి చూస్తున్న రేషన్ కార్డుల ఎలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా సాకారం అయిందన్నారు. ప్రతి రేషన్ కార్డుకు సన్నం బియ్యం ఇచ్చే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అర్హత కల లబ్ధిదారులకు 6815 నూతన రేషన్ కార్డులు, మంజూరు చేసి, 26766 కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూర్పు నియోజకవర్గంలో 2690 కొత్త రేషన్ కార్డులను, రేషన్ కార్డులలో 7592 కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం జరిగిందని, మీసేవ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పరిశీలన పూర్తయిందని అర్హత గల వారికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల హాస్టల్‌లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థులలో చాలామంది ఇంజినిరింగ్, వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలన్నారు. అదేవిదంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పటికే కొత్తగూడెంలో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): గిరిజనులు విస్తృతంగా నిర్వహిస్తున్న మేకల పెంపకాన్ని మరింత బలోపేతం చేయడానికి, అలాగే మేకపాలు మరియు వాటి ఉత్పత్తుల తయారీ విధానాలను నేర్చుకొని జిల్లాలో అమలు చేయుటకు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సూచనలతో, జిల్లా నుండి ముగ్గురు పశువైద్యాధికారులు 2025 ఆగస్టు 18 నుండి 22 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మథురలోని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ గోట్స్ (CIRG), మక్దూమ్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణలో భాగంగా వారు మేకల పెంపకంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు మేకలలో అధిక పాల ఉత్పత్తి పెంపొందించడానికి అనుసరించాల్సిన విధానాలు మేకల జాతి మెరుగుదలకు కృత్రిమ గర్భధారణ సాంకేతికత పశుగ్రాసాల వినియోగం, దాణా మిశ్రమాల తయారీ మేకపాలు మరియు మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ పద్ధతులు వంటి అంశాలలో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవి ప్రాంతం ఎక్కువగా ఉండడం వలన మేకల పెంపకానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు లభ్యమవుతాయని పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజనులు స్థిరమైన జీవనోపాధి సాధించేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా "ఆకాంక్షిత జిల్లా"గా కేంద్ర ప్రభుత్వం వారు నీతి ఆయోగ్ ద్వారా గుర్తించిన నేపథ్యంలో, ఈ శిక్షణ గిరిజనుల ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సహజ వనరులు, అడవి ప్రాంతాలు అధికంగా ఉండే ఈ జిల్లాలో మేకల పెంపకం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కూడా పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో మేకపాలపై అవగాహన కోసం కొత్తగూడెంలోని ఫుడ్ కోర్టులో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తున్న ఏటీసీ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



జనగామ జిల్లా, ఆగస్టు 21 (తీన్మార్ న్యూస్): బూర్గంపాడు మండలంలోని ఐటీఐ కృష్ణసాగర్ వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు మరియు తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకుని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ పద్ధతులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు. కలెక్టర్ మాట్లాడుతూ %-% ఏటీసీ వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగాలి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి మరియు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. %ఊజ% వంటి శిక్షణా కేంద్రాలు ఈ దిశగా మైలురాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కేంద్రంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ %జచీజ% మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయివుండాలని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పుడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.



# ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్‌రెడ్డి నామినేషన్

■ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** విపక్ష ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యాబలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఢిల్లీ సిఎం రేఖాగుప్తాకు జడ్ ప్లస్ భద్రత

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 :** ఢిల్లీ సిఎం రేఖాగుప్తాపై దాడితో పరిణామాలు వేగంగా మారాయి. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను మార్చడంతో పాటు సిఎం రేఖకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించారు. ఈ క్రమంలో ఢిల్లీ నూతన పోలీస్ కమిషనర్‌గా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ శశి భూషణ్ కుమార్ సింగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. సీఎం రేఖా గుప్తాపై దాడి జరిగిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. గోల్చా ప్రస్తుతం ఢిల్లీ జైళ్ల డీజీగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్'లో రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు.. పత్రాలను అందిస్తూ సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని గుజ రాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జిభాయ్(41)గా గుర్తించారు. నింది తుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఢిల్లీలోని వీధి కుక్కలను తరలిస్తున్నారనే కోపంతోనే తాను ఈ దాడికి పాల్పడినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆమె అధికారిక నివాసం, క్యాంప్ కార్యాలయంలో కూడా పారామిలిటరీ బలగాలకు చెందిన విఐపి సెక్యూరిటీ గ్రూప్(విఎస్‌జి) భద్రత క ల్పించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఢిల్లీ ముఖ్యమంత్రి భద్రత బాధ్యతలను సిఆర్‌పిఎఫ్ తీసుకుంది. ఆమెకు జెడ్ కేటగిరి భద్రత కల్పించారు. ఇప్పుడు ఆమెకు 24 గంటల పొడవునా పాతిక మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలు భద్రత కల్పిస్తున్నారు. సిఆర్‌పిఎఫ్ అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ, పశ్చి మ బెంగాల్, సిక్కిం, బీహార్, కర్ణాటక గవర్నర్లు వంటి హైప్రొఫైల్ వ్యక్తులకు కూడా భద్రత కల్పిస్తోంది. ఇది లావుండగా 26వ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. దీనికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శా ఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గోల్చా ప్రస్తుతం తీహార్ జైలు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆయన గతంలో ఢిల్లీ పోలీస్ డిసిపి, జాయింట్ సిపిగా కూడా పనిచేశారు. ఆయన ఎస్‌బికె సింగ్ స్థానంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

## బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం

## విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటు-వంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు-వంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు- తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

## విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. గురువారం రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యం లోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.




# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ

ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

## ఉత్తమ ఓపెనర్‌గా ఇద్దరిలో ఎవరు?

సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్ కోసం భారత జట్టును మంగళవారం ప్రకటించారు. గిల్ చాలా కాలం తర్వాత టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. తిరిగి రావడంతో పాటు గిల్ ను జట్టుకు వైస్ కెప్టెన్ గా కూడా నియమించారు. అదే సమయంలో, భారత జట్టు తరఫున చాలా కాలంగా ఓపెనింగ్ చేస్తున్న సంజు శాంసన్ పేరు కూడా జట్టులో ఉంది. గిల్ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్‌ను ఓపెనింగ్ స్థానం తప్పించి వేరే డౌన్‌లో పంపిస్తారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో గణాంకాల ప్రకారం చూస్తే, టీ20 ఇంటర్నేషనల్ లో ఎవరు ఉత్తమ ఓపెనర్ గా నిలిచారో గత గణంకాలను ఓసారి చూద్దాం. గిల్ ఇప్పటివరకు భారత్ తరఫున 21 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో గిల్ 30.42 సగటుతో 578 పరుగులు చేశాడు. గిల్ స్ట్రైక్ రేట్ టీ20లో 139.28గా ఉంది. గిల్ ఇప్పటివరకు 3 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. గిల్ అత్యధిక స్కోరు 126 పరుగులు. గత కొంతకాలంగా సామ్సన్ టీ20 జట్టులో భారత్ తరఫున ఓపెనింగ్ చేస్తున్నాడు. శాంసన్ ఇప్పటివరకు భారత్ తరఫున 17 టీ20 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ చేశాడు. ఈ సమయంలో శాంసన్ 32.63 సగటుతో 522 పరుగులు చేశాడు. శాంసన్ 178.77 స్ట్రైక్ రేట్ ను కలిగి ఉన్నాడు. అదే సమయంలో శాంసన్ మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంసన్ ఓపెనింగ్ స్థానాన్ని కోల్పోవచ్చని ఊహాగానాలకు తెరలేపారు. అగర్కర్ మాట్లాడుతూ, “గిల్, జైస్వాల్ అందుబాటులో లేనందున శాంసన్ ఓపెనింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయడానికి గిల్, శాంసన్ ఇద్దరూ మంచి ఆప్షన్‌లు. దుబాయ్ చేరుకున్న తర్వాత కెప్టెన్, కోచ్ నిర్ణయం తీసుకుంటారు.” అని అన్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. భారత జట్టు తన తొలి మ్యాచ్ ను సెప్టెంబర్ 10న ఆడనుంది. అక్కడ యూఏఈతో తలపడనుంది.

2025 ఆసియా కప్ కోసం భారత జట్టు– సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్.

# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

### పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం
### కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం








పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్–పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్– పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్– పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్–పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్–పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్? కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

# సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన ?

### అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌మార్చిన బీసీసీఐ



టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు. ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. 2023 జూన్‌లో టీమ్ ?ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్?ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్?ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్?ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్?ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కోహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.

# ముంబై కెప్టెన్సీకి రహానే గుడ్ బై..

ఒకవైపు భారత క్రికెట్ జట్టులో కొత్త మార్పులు జరుగుతున్నాయి, ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ అదే జరుగుతోంది. అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేశాడు. అయితే అతను ముంబై జట్టు కోసం ఆడటం కొనసాగిస్తానని కూడా స్పష్టం చేశాడు. అతనితోపాటు, చెతేశ్వర్ పుజారా కూడా రాబోయే దేశవాళీ సీజన్‌లో అందుబాటులో ఉంటాడు. ఇప్పుడు ఒక యువ ఆటగాడికి జట్టును అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందని రహానే భావిస్తున్నాడు. ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. కొత్త రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. అంతకుముందు అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేస్తూ,”ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం. దానితో ఛాంపియన్‌షిప్ గెలవడం గౌరవంగా భావిస్తున్నాను. కొత్త సీజన్ సమీపిస్తున్నందున, ఇప్పుడు కొత్త కెప్టెన్‌ను సిద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. అందుకే కెప్టెన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నాను.” అని అన్నాడు. అంతేకాకుండా, తాను ఆటగాడిగా ముంబై తరపున ఆడటం కొనసాగిస్తానని, వచ్చే సీజన్‌లో ఆడటానికి ఆసక్తిగా ఉన్నానని అజింక్య రహానే చెప్పాడు. అజింక్య రహానే 70 మ్యాచ్‌లలో ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు, మరోవైపు, అతను తన 18 సంవత్సరాల దేశవాళీ కెరీర్‌లో ముంబై తరపున 186 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. క్రికెట్‌బజ్ ప్రకారం, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ,”పుజారా రాబోయే రంజీ సీజన్‌లో ఆడటానికి ఆసక్తి చూపించాడు. ఇది మాకు మంచి వార్త, ఎందుకంటే అతని అనుభవం జట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుజారా భారతదేశం తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడని, జూన్ 2023 తర్వాత అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. ఇటీవల, చెతేశ్వర్ పుజారాను సెలెక్టర్లు దిలీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో ఎంపిక చేయలేదు. దీనికి కారణం చెబుతూ, సెలెక్టర్లు యువ జట్టును తయారు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడ మొదటి మ్యాచ్‌లో సౌరాష్ట్ర కర్ణాటకతో తలపడుతుంది.



# ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి


### భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు. భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు” అని ఆయన అన్నారు. ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్‌బోర్న్‌లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్‌కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్‌కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

# విశ్వంభర మరోమా వాయిదా

## వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పకొచ్చారు.మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.





# పూజాకు ఆ ఒక్క డోర్ మూసుకు పోయిందా..!

టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసిన పూజా హెగ్డే ఇప్పుడు ఆఫర్ల కోసం వెతుక్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా తెలుగులో ఈమెకు అసలు ఆఫర్లే లేవు. హిందీ, తమిళ్‌లో ఒకటి రెండు సినిమా ఆఫర్లు వస్తున్నా అవి పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేక పోతున్నాయి. ఈ ఏడాదిలో ఈమె నటించిన దేవ, రెట్రో సినిమాలు వచ్చాయి. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అయితే రజనీకాంత్ కూలీ సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ పూజా హెగ్డేకు అప్పుడే ఆఫర్లు కనుమరుగు కావడం ఆమె అభిమానులకు తీవ్రంగా నిరుత్సాహం కలిగిస్తున్నాయి. ముందు ముందు అయినా పూజా హెగ్డే టాలీవుడ్‌లో బిజీ అవుతుంది అనుకున్న అభిమానులకు మళ్లీ మళ్లీ నిరాశే మిగులుతుంది. తమిళ్, హిందీలో సినిమాలు చేస్తున్న పూజా హెగ్డేకు దాదాపు మూడు ఏళ్ల తర్వాత తెలుగు ఆఫర్ దక్కింది. దుల్కర్ సల్మాన్ హీరోగా తెలుగు నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో రూపొందుతున్న సినిమాకు గాను పూజా హెగ్డేను ఎంపిక చేసినట్లుగా వార్తలు వచ్చాయి. తెలుగు సినిమా, పైగా దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో పూజా హెగ్డే కెరీర్ మళ్లీ ఊపందుకుంటుందని అంతా భావించారు. కానీ మొత్తం తారుమారు అయింది. అభిమానుల అంచనాలు తలకిందులు అయ్యాయి. ఇప్పటి వరకు ఆ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. పైగా ఇదే సినిమాలో శృతి హాసన్ నటిస్తుందనే వార్తలు వస్తున్నాయి. స్వయంగా శృతి హాసన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దుల్కర్ సల్మాన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో తాను నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడిటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇది ఒక ప్రేమ కథ సినిమా అంటున్నారు. ప్రేమ కథలో తెలుగు ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు, అన్ని భాషల ప్రేక్షకులను మెప్పించే విధంగా యాక్షన్, డ్రామా ఉంటుందని అంటున్నారు. ఇలాంటి ఒక మంచి సినిమాలో పూజా హెగ్డే నటిస్తే ఖచ్చితంగా తెలుగులో మరిన్ని సినిమాల్లో చేసే అవకాశం దక్కి ఉండేది. కానీ ఇప్పుడు పూజా హెగ్డేకు ఈ సినిమా ఆఫర్ మిస్ కావడంతో చాలా మంది అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పూజా హెగ్డే ను తప్పించారా లేదంటే ఇద్దరు హీరోయిన్స్ ఈ సినిమాలో ఉంటారా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పూజాకు తెలుగులో ఈ ఒక్క డోర్ ఉంది. అది కూడా మూసుకు పోతే టాలీవుడ్‌లో ఆమె సినిమాలు చేయడం సాధ్యం కాకపోవచ్చు.



# బ్రహ్మ ఉలి వేసి చెక్కాడా?

అవును.. ఇక్కడ అందాల ఆడ బొమ్మను ఇలా చూడగానే, సాక్షాత్తూ సృష్టికర్త బ్రహ్మ ఉలి వేసి చెక్కాడా? అనిపించక మానదు. అంత అందంగా కనిపిస్తోంది జాన్వీకపూర్. బాలీవుడ్ స్టైల్ ఐకాన్ లలోనే యూనిక్ స్టైల్ తో దూసుకుపోతున్న జాన్వీ కపూర్ దుస్తుల ఎంపిక ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తూనే ఉంటుంది. జాన్వీ ప్రతి ఎంపిక యువతరం దృష్టిని ఆకర్షిస్తుంది. ఇప్పుడు అతిలోక సుందరి గారాల తనయ అందమైన ఫ్లోరల్ ఫ్రాక్‌లో ఎంతో అందంగా తనను తాను ప్రెజెంట్ చేసుకుంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో జాన్వీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఇది చిట్టి పొట్టి మిడీ డ్రెస్ కాదు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన అందమైన ఫ్రాక్. దీనిని ధరించి స్టూడియోలో జాన్వీ చిరునవ్వులు చిందిస్తూ ఫోజులిచ్చిన తీరు ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే, జాన్వీకపూర్ ప్రస్తుతం హిందీ-తెలుగు పరిశ్రమల్లో బిజీ కథానాయిక. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న క్రీడా నేపథ్య చిత్రం %-%పెద్ది%-%లో కథానాయికగా నటిస్తోంది. ఇందులో విలేజీ అమ్మాయిగా జాన్వీ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపించనుంది. మరోవైపు బాలీవుడ్ లో పరమ్ సుందరి త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. సిద్ధార్థ్ మల్హోత్రా ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించాడు. ఇటీవలే పరమ్ సుందరి ట్రైలర్ విడుదలై వెబ్ లో దూసుకెళ్లింది. కొన్ని విమర్శలు వచ్చినా జాన్వీలోని ఈజ్, సిద్ధార్థ్ తో లవ్వాయణం, రొమాన్స్ ఈ సినిమా ఫలితాన్ని కాపాడతాయనే భావిస్తున్నారు.



# హోటల్‌కు రమ్మన్న రాజకీయ నాయకుడు

## మళయాల నటి ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు

మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ- నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463